విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు పంపిణీ చేస్తున్న ఎంపీ కావ్య, ఎమ్మెల్యే కడియం

విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలి

వరంగల్ ఎంపీ కడియం కావ్య

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 12 : ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపడంతో పాటు వారు విద్యలో రాణించేలా కృషి చేయాలని వరంగల్ ఎంపీ కడియం కావ్య అన్నారు. బుధవారం మండలంలోని చాగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం కొమురయ్య అధ్యక్షతన నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఆమె తోపాటు ఎమ్మెల్యే కడియం శ్రీహరి, అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం ఎన్‌సీసీ క్యాడెట్స్‌తో గౌరవ వందనం స్వీకరించి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫామ్స్ పంపిణీ చేశారు. అనంతరం కడియం కావ్య మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరితోపాటు తన వంతుగా కడియం ఫౌండేషన్ ద్వారానే కాకుండా ఎంపీ నిధులను నుంచి కేటాయించి విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. బడిబాట ద్వారా విద్యార్థుల సంఖ్య పెరిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.

త్వరలోనే విద్యా కమిషన్ ఏర్పాటు : ఎమ్మెల్యే కడియం శ్రీహరి

సీఎం రేవంత్‌రెడ్డి త్వరలోనే రాష్ట్రంలో విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేస్తారని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. ఆదర్శ అమ్మ కమిటీల ద్వారా పాఠశాలల అభివృద్ధికి సుమారు రూ.2 వేల కోట్లు కేటాయించి మెరుగైన వసతులు కల్పిస్తున్నారని ఆయన వివరించారు. విద్యారంగానికి కేటాయించే నిధులు ఖర్చులా కాకుండా నిరుపేద విద్యార్థుల అభ్యున్నతికి పెట్టుబడిగా భావిస్తున్నట్లు తెలిపారు. బడిబాటలో బడిఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డీఈవో రాము, ఏఎంవో శ్రీనివాస్, ఎంపీపీ రేఖ, నోడల్ అధికారి కొమురయ్య, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో ఉమాదేవి, సీడీపీవో ఫ్లోరెన్స్, గ్రామ ప్రత్యేకాధికారి విజయకుమార్, మాజీ సర్పంచ్ సారంగపాణి, ఎంపీటీసీలు గన్ను నర్సింహులు, కనకం స్వరూపాగణేష్, ఏసీపీ భీంశర్మ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కనకం రమేశ్, ఏపీఎం కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి అశ్విన్ కుమార్ పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

కలెక్టర్ రిజ్వాన్‌బాషా

నెల్లుట్ల ఎస్ఎస్ అగ్రిమాల్‌లో తనిఖీ చేస్తున్న కలెక్టర్

లింగాలఘనపురం, జూన్ 12 : నకిలీ విత్తనాలు విక్రయించినా, బ్లాక్ మార్కెట్‌లో అమ్మినా సంబంధిత వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా హెచ్చరించారు. మండలంలోని నెల్లుట్ల, పటేలుగూడెంలోని ఫర్టిలైజర్ షాపులను బుధవారం ఆయన తనిఖీ చేశారు. పటేలుగూడెంలో నిర్వహిస్తున్న మిషన్‌భగీరథ సర్వే ను అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విత్తనాలు, ఎరువుల కొనుగోలు వివరాలను ఎప్పటికప్పుడు డీలర్లు రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. రైతుల వివరాలు, మొబైలు నంబర్లతో ఉండాలన్నారు. రైతులు రశీదు తీసుకోవాలన్నారు. రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించని షాపు యజమానులకు నోటీసులు ఇవ్వాలని వ్యవసాయశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

'మిషన్‌భగీరథ' సర్వే సక్రమంగా ఉండాలి..

మిషన్‌భగీరథ పనుల సర్వే వివరాలను అధికారులు సక్రమంగా చేపట్టాలని కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా కోరారు.. పటేలుగూడెంలో జరుగుతున్న పనులను పరిశీలించిన అనంతరం కడ్దూరి సోమిరెడ్డి ఇంటి వివరాలను యాప్‌లో నమోదు చేశారు. ఇంటింటి నల్లా కనెక్షన్లపై సమగ్ర నివేదికను నమోదు రూపొందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వినోద్‌కుమార్, తహసీల్దార్ వినయలత, ఎంపీవో మల్లికార్జున్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

jobs Apply Now!

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318953

CHANGE OF NAME
I Smt. J.PAVANI W/o Ex.No. 14614917W (SEPOY) JEEGURU KUMAR SWAMY R/o H.No. 5-11-429/2, Naimnagar, Post: Vill: Hanumakonda Dist. T.S, PIN: 506 009. I have changed my name J. PAVANI to JEEGURU PAVANI India Solemnly declare.

CHANGE OF NAME
I JEEGURU KUMAR SWAMY S/o KOMARAIAH Ex.No. 14614917W (SEPOY) R/o 5-11-429/2, Naimnagar, Post Vill: Hanumakonda Dist. T. S, PIN: 506009 my minor Daughter name is changed from SHIVANI to J SHIVANI India Solemnly declare.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

WANTED
★ జనగామ జిల్లా కేంద్రంలో జూనియర్ కళాశాలలో విద్యార్థులను అడ్మిషన్స్ చేయడానికి PRO's & Lecturers కావలెను @ 9515137392.
NTW-5699

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కావలెను
★HIV Prevention Programలో పని చేయుటకు అనుభవం గల Female GNM & ORWలు కావలెను. Send your Resume on or before 15/6/2024, rdmm.wgl@gmail.com, Cont: 9849688581, 9959711470.
NTW-323319

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

బచ్చన్నపేట : పోచన్నపేటలో పాఠ్యపుస్తకాలను అందిస్తున్న ఎంపీపీ నాగజ్యోతి

రఘునాథపల్లి : కోమల్లలో పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ వరలక్ష్మి

దేవరుప్పుల : కడవెండిలో పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ సావిత్రి, అధికారులు

జనగామ రూరల్ : శామీర్‌పేటలో పుస్తకాలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ కళింగరాజు

పాలకుర్తిలోని పాఠశాలకు వస్తున్న విద్యార్థులు

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- జడ్పీ సీఈవో అనిల్‌కుమార్
- పాఠశాలల్లో పాఠ్యపుస్తకాల పంపిణీ

నర్మెట, జూన్ 12 : ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులుంటారని, దీంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని జడ్పీ సీఈవో అనిల్‌కుమార్ అన్నారు. పాఠశాలల పునఃప్రారంభంలో భాగంగా మండలంలోని మల్కపేట పాఠశాలలో బుధవారం విద్యార్థులకు యూనిఫాం, బుక్స్ అందజేశారు. అనిల్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా విద్యతోపాటు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ అందిస్తారని తెలిపారు. ప్రైవేట్ స్కూళ్లలో కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే వసతులు బాగుంటాయని అన్నారు. ఇంగ్లిషు మీడియంలోనూ బోధన కొనసాగుతున్నదని, దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్, ఎంపీడీవో అరవింద్, హెచ్ఎం ఉప్పుగళ్ల శ్రీధర్, అమ్మ కమిటీ చైర్మన్ మౌనిక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నర్మెట : మల్కపేటలో విద్యార్థులకు యూనిఫాం అందిస్తున్న జడ్పీ సీఈవో అనిల్‌కుమార్

లింగాలఘనపురంలో విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ చిట్ల జయశ్రీఉపేందర్‌రెడ్డి

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థుల భవిష్యత్‌కు భరోసా ఉంటుందని ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి అన్నారు. మండలంలోని పోచన్నపేటలో బుధవారం బడిబాట నిర్వహించిన అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. నాగజ్యోతి మాట్లాడుతూ ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో వసతులున్నాయని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ విశాలాక్షి, ఎంపీడీవో రఘురామకృష్ణ, మండల నోడల్ అధికారి డీవీఎల్ఎన్ మూర్తి, ఎంపీటీసీ మామిడి అరుణ, ఏపీఎం నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, దీనిపై తల్లిదండ్రులు ఆలోచించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని ఎంపీపీ చిట్ల జయశ్రీఉపేందర్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం సరఫరా చేసిన పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్‌ను విద్యార్థులకు పంపిణీ చేశారు. జయశ్రీ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్పెషలాఫీసర్ లత, ఎంపీడీవో జలేందర్‌రెడ్డి, ఇన్‌చార్జి ఎంఈవో విష్ణుమూర్తి, హెచ్ఎం మల్లికార్జున్, మోడల్ స్కూల్, కస్తూర్బా స్కూళ్ల స్పెషలాఫీసర్లు పుష్పకుమారి, అన్నపూర్ణ, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం మార్త పాల్గొన్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ఎంపీపీ మేకల వరలక్ష్మి అన్నారు. మండలంలోని కోమల్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం బడిబాట కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ చేశారు. వరలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే అర్హత కలిగిన ఉపాధ్యాయులు విద్యాబోధన అందిస్తారని, దీంతో విద్యార్థులకు మేలు జరుగుతందన్నారు. పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేరిస్తే ఆర్థికంగా ఇబ్బందులుంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, శ్రీనివాస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దేవరుప్పలలో..

దేవరుప్పుల : తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఎంపీపీ బస్వ సావిత్రి కోరారు. మండలంలోని కడవెండి పాఠశాలలో బుధవారం మండల నోడల అధికారి ఉపేందర్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కత్తుల విజయ్‌కుమార్‌తో కలిసి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ చేశారు. సావిత్రి మాట్లాడుతూ ఉచిత విద్య, మధ్యాహ్న భోజనంతోపాటు అన్ని వసతులను ప్రభుత్వ కల్పిస్తున్నందున వినియోగించుకోవాలని కోరారు. ప్రైవేటు పాఠశాలల మోజులో పడి ఆర్థికంగా ఇబ్బందులకు గురికావొద్దని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం వెంకన్న, ఏఎంసీ చైర్మన్ వీరాచారి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నల్ల ఉమ, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు బోనగిరి స్వరూప, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు పోతిరెడ్డి లీనారెడ్డి, దుబ్బాక రత్నాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

జనగామ రూరల్‌లో..

జనగామ రూరల్ : ప్రభుత్వ పాఠశాలల్లోని ఖాళీ టీచర్, అటెండర్ పోస్టులను భర్తీ చేయాలని ఎంపీపీ మేకల కళింగరాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని శామీర్‌పేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ అందజేశారు. కళింగరాజు మాట్లాడుతూ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం సుధీర్‌రెడ్డి, అమ్మ ఆదర్శపాఠశాల కమిటీ చైర్‌పర్సన్ కొలిపాక మమత, ఉపాధ్యాయులు ఫాతిమా మేరీ, కమిటీ సభ్యులు చంద్రకళ, పార్వతి, రజిత, అనూషా, హసినా, స్వప్న పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి రూరల్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు డీఆర్డీవో, మండల ప్రత్యేకాధికారి మొగిలప్ప పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. ఇందులో చదువుకున్న వారే మేధావులుగా ఎదిగారన్నారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి పోతుగంటి నర్సయ్య, నర్సింహరావు, ఇమ్మడి ఆశోక్, గడ్డం శ్రీనివాస్, చిక్కుడు శ్రీనివాస్, వీరమల్ల బాబయ్య, ఒరుగంటి రమేశ్, అన్నవజ్జల నర్సింహమూర్తి, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్ : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని జడ్పీటీసీ ఇల్లందుల బేబీ-శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు దుస్తులు, పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంద మల్లేశ్, ఏపీఎం సురేందర్, వార్డు సభ్యులు జోగు స్వామి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కొడకండ్లలో..

కొడకండ్ల : మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీలో గల ప్రాథమిక పాఠశాలలో విద్యా సంవత్సర ప్రారంభ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు ఉచిత యూనిఫాం, ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ధరావత్ జ్యోతి, టీఎస్ఈజీసీ సభ్యుడు అందె యాకయ్య, మండల ప్రత్యేక అధికారి రవీందర్, ఎంపీడీవో నాగ శేషాద్రి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అందె సైదమ్మ, హెచ్ఎం దోర్నం ప్రభాకర్, ఉపాధ్యాయులు కుసుమ రాజు పాల్గొన్నారు.

జఫర్‌గఢ్ : పుస్తకాలు పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ బేబీశ్రీనివాస్

కొడకండ్ల : పుస్తకాలు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

వేలం పాటలో మాట్లాడుతున్న సుమతి

సిద్ధేశ్వరాలయంలో వేలం పాటలు

బచ్చన్నపేట, జూన్ 12 : మండలంలోని కొడవటూరు సిద్ధేశ్వరస్వామి ఆలయంలో బుధవారం వేలం పాటలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో టెంకాయలు, పూజా సామగ్రి విక్రయించే హక్కుకోసం వేలం నిర్వహించారు. పవన్ అనే వ్యక్తి రూ.13.05 లక్షలకు పూజా సామగ్రి విక్రయ హక్కు దక్కించుకున్నారు. టెంకాయలు పోగు చేసుకునే హక్కుకును అమరేశ్వర్ రూ. 1.35 లక్షలకు దక్కించుకున్నారు. ఆలయ ఈవో చిందం వంశీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేలాన్ని భువనగిరి డివిజన్ పరిశీలకులు సుమతి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి ఓంన మఃశివాయ, అర్చకులు సదాశివుడు, మహాశివుడు, సంగమేశ్వర్, సిబ్బంది చల్లా రాజేందర్‌రెడ్డి, మధు, భానుప్రకాశ్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

టెట్ పేపర్-1లో 470 మంది క్వాలిఫైడ్

జనగామ చౌరస్తా, జూన్ 12 : ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టీజీ టెట్ 2024) ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. జిల్లాకు సంబంధించి పేపర్-1 ఎస్జీటీ విభాగంలో మొత్తం 795 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 650 మంది పరీక్షకు హాజరయ్యారు. వీరిలో 470 మంది అర్హత సాధించారు. పేపర్-2 సోషల్ స్టడీస్ స్కూల్ అసిస్టెంట్ విభాగంలో మొత్తం 1072 మంది దరఖాస్తు చేసుకోగా, 869 మంది పరీక్షకు రాశారు. వీరిలో 276 మంది అర్హతను సాధించారు. పేపర్-2 మ్యాథ్స్ అండ్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ విభాగంలో మొత్తం 1422 మంది అభ్యర్థులు దరఖాస్తు చేయగా, 1126 మంది పరీక్షకు హాజరయ్యారు. ఫలితాల్లో 404 మంది అర్హతను సాధించారు.

సీపీవోగా శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరణ

జనగామ చౌరస్తా, జూన్ 12 : జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి(సీపీవో)గా ఎల్ శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నల్గొండ జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా పనిచేసిన శ్రీనివాస్, డిప్యూటీ డైరెక్టర్‌గా పదోన్నతి పొంది జనగామ జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా బదిలీపై జిల్లాకు వచ్చారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

మీ సేవ కేంద్రాల తనిఖీ

జనగామ చౌరస్తా, జూన్ 12 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మీ సేవ కేంద్రాలను బుధవారం ఈడీఎం దుర్గారావు తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ రిజిస్ట్రేషన్, సర్టిఫికెట్ల జారీలో నిర్వాహకులు వినియోగదారుల నుంచి అదనపు వసూళ్లకు పాల్పడొద్దని ఆదేశించారు. అవకతవకలకు ఆస్కారం లేకుండా ప్రభుత్వం క్యూఆర్ కోడ్ పద్ధతిలో క్యాష్ లెస్ ఆన్‌లైన్ లావాదేవీలను అందుబాటులోకి తీసుకొచ్చిందని తెలిపారు.

విద్యతోనే మెరుగైన భవిష్యత్

ఓయూ జేఏసీ వ్యవస్థాపక సభ్యుడు పృథ్వీరెడ్డి

మెరిట్ విద్యార్థులకు నగదు, మెమెంటోలు అందిస్తున్న పృథ్వీరెడ్డి

దేవరుప్పుల, జూన్ 12: విద్యతోనే విద్యార్థులకు మెరుగైన భవిష్యత్ ఉంటుందని, ఇందుకోసం కష్టపడి చదివి సామాజిక సేవలో ముందు నిలువాలని ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ వ్యవస్థాపక సభ్యుడు ఇప్ప పృథ్వీరెడ్డి అన్నారు. మండలంలోని సింగరాజుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం హెచ్ఎం కళావతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పృథ్వీరెడ్డి మాట్లాడుతూ చదువు పేర ప్రైవేటు విద్యాసంస్థలు లక్షలాది రూపాయలను ఫీజులుగా వ సూలు చేస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన బోధన, వసతులు ఉంటాయని తెలిపారు. అనంతరం పదో తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులు బెలిదె సాహితి, బేతి వైష్ణవికి రూ.10వేల చొప్పున నగదు పారితోషికం, మెరిట్ విద్యార్థులకు మెమెంటోలు అందించారు.

సంక్షేమ పథకాలు అర్హులకందించాలి : కలెక్టర్

జనగామ చౌరస్తా, జూన్ 12 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ ప్రమోషన్ కమిటీ (డీఐపీసీ), టీజీ-ఐపాస్ కమిటీ సభ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ వంద శాతం ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. టీజీ-ఐపాస్ కింద జిల్లాలో 37 దరఖాస్తులు రాగా, వీటిలో 28 దరఖాస్తులకు ఆమోదం లభించినట్లు పేర్కొన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు సంబంధించి 8 దరఖాస్తులురాగా, ఏడింటికి అనుమతిచ్చినట్లు తెలిపారు. టీ-ప్రైడ్ 2014 (ఎస్‌సీపీ) కింద నాలుగు, టీఎస్‌పీ కింద 16 దరఖాస్తులకు పెట్టుబడి రాయితీ మంజూరైనట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమలశాఖ అధికారి రమేశ్, ఎల్డీఎం శ్రీధర్ పాల్గొన్నారు.

ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. బుధవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బెస్ట్ అవైలబుల్ స్కీమ్‌కు లబ్ధిదారులను ఎంపిక చేశారు. లక్కీ డ్రా తీయగా 3 తరగతిలో 10 మంది, 5లో ఐదుగురు, 8లో ఐదుగురు చొప్పున మొత్తం 20 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థులకు మూడు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచితంగా సీట్లు కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి ప్రేమకళ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న స్నేహితులు

జఫర్‌గఢ్, జూన్ 12 : మండల కేంద్రానికి చెందిన రమేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. స్నేహితులు బుధవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.23వేల ఆర్థిక సాయం అందించారు. కుంభం చంద్రమౌళి, ఈగ సుధాకర్, దుగ్యాల శ్రీనివాస్, రాజు, గోవర్ధన్, సంపత్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

ధర్మకంచ జడ్పీ హైస్కూల్లో విద్యార్థినికి యూనిఫాం అందిస్తున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

జనగామ చౌరస్తా, జూన్ 12 : ప్రైవేట్‌కు దీటుగా సర్కారు స్కూళ్లలో నాణ్యమైన విద్య అందుతున్నందున వీటిని బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ధర్మకంచ జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ 'బడి బాట'కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలిరోజు పాఠశాలకు హాజరైన విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫామ్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. పీఎం శ్రీ పథకంలో పాఠశాలల్లో మరమ్మతు పనులు పూర్తి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు హాజరై, ఉపాధ్యాయులు బోధించే పాఠాలను శ్రద్ధగా వినాలని సూచించారు. చక్కగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను విద్యార్థుల తల్లిదండ్రులతో ఏర్పాటు చేయాలని తెలిపారు. కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, శానిటేషన్, తాగునీరు, విద్యార్థి-ఉపాధ్యాయుల హాజరు శాతం, మధ్యాహ్న భోజనం, విద్యార్థుల మార్కులను బాధ్యతాయుతంగా పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు. ఇటీవల వెలువడిన పదో తరగతి ఫలితాల్లో జిల్లా విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని కొనియాడారు. ప్రతినెల మూడో శనివారం తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశం (పీటీఎం) నిర్వహించాలన్నారు. పాఠశాలలకు అడ్మిన్ ఫండ్ కింద నిధులు కేటాయిస్తున్నట్లు కలెక్టర్ రిజ్వాన్ బాషా తెలిపారు. జనగామ మున్సిపల్ చైర్పర్సన్ పోకల జమున మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవడం విద్యార్థులు అదృష్టంగా భావించాలన్నారు. 1970లో ఇదే పాఠశాలలో తాను కూడా విద్య నభ్యసించినట్లు ఆమె తెలిపారు.

జడ్పీ చైర్పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే చదువొక్కటే మార్గమని సూచించారు. పదో తరగతి ఫలితాల్లో 9.8 జీపీఏ సాధించిన విద్యార్థిని హర్షితను కలెక్టర్ రిజ్వాన్ బాషా ఘనంగా సన్మానించారు. పాఠశాల పునఃప్రారంభం సందర్భంగా ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో విద్యార్థ